www.methukuseema news

Methuku Seema

మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :01 | బుధవారం | 25 సెప్టెంబర్ 2024

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారీగా విలేకరులు కావలెను.
9032793832 , 8848667610

Published from : Hyderabad,Sanagareddy,Warangal,Nalgonda,Nizamabad,Kammam

పేజీలు :04 వేల :05

రాజ్యసభ సభ్యత్వానికి ఆర్ కృష్ణయ్య రాజీనామా

- ఆర్.కృష్ణయ్య రాజీనామాను ఆమోదించిన రాజ్యసభ చైర్మన్
- ఆ స్థానం ఖాళీ అయిందంటూ బులెటిన్ విడుదల
- 2022లో కృష్ణయ్యను రాజ్యసభకు పంపిన వైసీపీ

మూసీబాధితులకు పునరావాసం

నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్రూంలు

- మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రైలుపై సీఎం సమీక్ష
- మూసీ ప్రాంతంలో నివసించే పేదల వివరాలను సేకరించాలని సూచన
- వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ఆదేశం నిర్వాసితులను గుర్తించి ఇచ్చేందుకు 16,002 డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తూ ఉత్తర్వులు

చిక్కులో సిద్దిరామయ్య

- గవర్నర్ అనుమతిని సవాల్ చేస్తూ ముఖ్యమంత్రి వేసిన పిటిషన్ కొట్టివేత
- సిద్దూ రాజీనామాకు బీజేపీ డిమాండ్
- నేడు కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం
- హైకోర్టు తీర్పుపై సుప్రీంలో సవాల్?
- నేడు కాంగ్రెస్ శాసనసభాపక్ష భేటీ

కేటీఆర్ బలుపు మాటలు తగ్గించుకో.. సుద్దపూస ముచ్చట్లు ఆపు

- పదేళ్ల కాలంలో ఫిరాయింపులకు కేటీఆర్ అడ్రస్‌గా నిలిచారని విమర్శ
- ఇప్పుడు నీతులు చెబుతున్నారని ధ్వజం
- కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్న

తెలంగాణలో రేవంత్ కుటుంబం దోపిడీ

- కాంగ్రెస పార్టీకి ఓటు వెయ్యలేదనే కక్షతో పేదల ఇళ్ల కూల్చివేత
- కేసీఆర్ రావాలని ప్రజలు కోరుతున్నారు అరికెపూడికి కండువా కప్పిన సన్నాసెవరు?
- ఏపీలో బాబు.. వారంలోనే పింఛన్ల పెంపు
- ఇక్కడ పది నెలలైనా రేవంత్‌కు చేతకాలే
- వైద్య ప్రవేశాలపై మొద్దునిద్ర వీడేదెప్పుడు?
- రాష్ట్ర సర్కారుపై కేటీఆర్ ధ్వజం

అమృత్ పథకంపై కేటీఆర్, బండి సంజయ్ మధ్య వాగ్యుద్ధం

అమృత్ పథకంపై పాలు తాగిన దొంగ పిల్లిలా కళ్లు మూసుకున్నారని విమర్శ
కాంగ్రెస్ చుట్టూ మీరు డ్యాన్స్ చేస్తుంటే... ముందే అవినీతిపై మాట్లాడామన్న సంజయ్

హైదరాబాద్ , డెస్క్ ,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య ఎక్స్ వేదిక ట్వీట్ యుద్ధం సాగింది. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా మీ తీరు ఉందని కేటీఆర్ విమర్శించగా, అస్తిత్వం కోసం కేటీఆర్ డ్రామాలు చేస్తున్నారని బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా నేతలు పరస్పరం విమర్శలు గుప్పించుకున్నారు."బండి సంజయ్ గారికి" అంటూ మొదట కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ వ్యవహారం దొంగలుపడ్డ ఆరు నెలలకి కుక్కలు మొరిగినట్టు ఉందని విమర్శించారు. మీరు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అన్న విషయం మిగతా 2 లో..

నేడు రాష్ట్రంలో భారీ వర్షాలు

- పిడుగులు పడి నలుగురి మృతి
- పలు జిల్లాల్లో దంచికొట్టిన వాన
- బంగాళాఖాతంలో అల్పపీడనం
- ఈ నెల 27 వరకు ఎల్లో అలర్ట్



633 ఫార్మాసిస్టు గ్రేడ్ 2 పోస్టుల నోటిఫికేషన్

- 5వ తేదీ నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు.. తుది గడువు 21.. నవంబరు 30న రాత పరీక్ష
- తుది గడువు 21.. నవంబరు 30న రాత పరీక్ష
- రాష్ట్రవ్యాప్తంగా 13 పరీక్ష కేంద్రాలు
- కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వారికి వెయిటేజ్
- నోటిఫికేషన్ జారీ చేసిన మెడికల్ బోర్డు
- 15 రోజుల్లో 3 నోటిఫికేషన్లు.. 3967 పోస్టుల భర్తీ

హైదరాబాదులో నకిలీ మహిళా ఫుడ్ ఇన్ స్పెక్టర్లు

- జీహెచ్ఎంసీ పరిధిలో నకిలీ మహిళా ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు
- ప్రముఖ హోటళ్లలో తనిఖీలు
- హోటల్ సీజ్ చేస్తామంటూ యజమానులకు బెదిరింపులు
- పట్టుకున్న జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు
- షేక్ బషీర్‌పేట పోలీసు స్టేషన్ లో నకిలీ ఫుడ్ ఇన్స్‌పెక్టర్లపై కేసు నమోదు

మూసీబాధితులకు పునరావాసం

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : చెరువులు ఆక్రమణకు గురికాకుండా పర్యవేక్షిందుకు ఆయా చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారును ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రోరైలుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. వారికి డబుల్ బెడ్రూం ఇల్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. సమీక్షలో సంబంధిత అధికారులతో పాటు హైడ్రా కమిషనర్ ఉన్నారు.మూసీ అభివృద్ధి ప్రాజెక్టులోని నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ పరివాహక ప్రాంతంలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు గుర్తించింది. బుధవారం ఇంటింటికి వెళ్లి ఇళ్ల కేటాయింపుకు సంబంధించి వివరాలను నిర్వాసితులకు తెలియజేయనున్నారు. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులకు పునరావాసం ఏర్పాటు చేయాలని, నిర్మాణాలకు పరిహారం చెల్లించాలని నిర్ణయించారు.

చిక్కుల్లో సిద్ధిరామయ్య

కర్ణాటక,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు హైకోర్టు షాక్ ఇచ్చింది. మైసూర్ పట్టణాభివృద్ధి సంస్థ(ముడా) ఇంటి స్థలాల కేటాయింపు కుంభకోణంలో సీఎంను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి ఇవ్వడాన్ని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. గవర్నర్ ఇచ్చిన అనుమతిని సవాల్ చేస్తూ సిద్దరామయ్య వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సిద్దరామయ్య భార్య పార్వతి అక్రమమార్గంలో ముడా నుంచి 14 ఇంటి స్థలాలు పొందారని, ఆమె నుంచి ముడా సేకరించిన భూమి కంటే వీటి విలువ ఎన్నో రెట్లు అధికమని సామాజిక కార్యకర్త టీజే అబ్రహాం, ప్రదీప్‌కుమార్, స్నేహమయి కృష్ణ గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన గవర్నర్.. సీఎంను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇచ్చారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సీఎం సిద్దరామయ్య హైకోర్టులో వేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎం.నాగప్రసన్న నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం నెలరోజులపాటు విచారించి మంగళవారం తీర్పు ఇచ్చింది. సిద్దరామయ్య పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. సీఎం ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతించడం సమంజసమైనదని తీర్పులో స్పష్టం చేసింది. సీఎం కుటుంబసభ్యులు లబ్ధి పొందిన విషయం కావడంతో విచారణ జరగాలని న్యాయమూర్తి పేర్కొన్నారు. సీఎం సిద్దరామయ్యకు వ్యతిరేకంగా హైకోర్టులో తీర్పు రావడంతో కర్ణాటక రాజకీయాలలో కలకలం ఏర్పడింది.బెంగళూరు నగర పర్యటనలో ఉన్న సిద్దరామయ్య హుటాహుటిన అధికారిక నివాసం కావేరికి చేరుకున్నారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు ఎంబీ పాటిల్, శివరాజ్ తంగడిగ, కృష్ణబైరేగౌడ, బైరతి సురేశ్ తదితరులు కూడా హుటాహుటి కావేరికి చేరుకున్నారు. ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కావేరికి చేరుకుంటున్నారు. ఓ సదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లిన శాసనసభ స్పీకర్ యూటీ ఖాదర్ కూడా బెంగళూరుకు బయల్దేరినట్లు సమాచారం. హైకోర్టు తీర్పు మేరకు సీఎం ప్రాసిక్యూషన్‌ను ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావడంతో కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించింది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని సూర్జేవాలా భరోసా ఇచ్చారు. న్యాయపోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. తద్వారా రాజీనామా చేయాల్సిన అవసరం లేదని అధిష్ఠానం పరోక్షంగా సందేశమిచ్చింది

అమృత్ పథకంపై కేటీఆర్, బండి సంజయ్ మధ్య వాగ్యుద్ధం

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య ఎక్స్ వేదిక ట్వీట్ యుద్ధం సాగింది. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా మీ తీరు ఉందని కేటీఆర్ విమర్శించగా, అస్తిత్వం కోసం కేటీఆర్ డ్రామాలు చేస్తున్నారని బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ట్విట్టర్ వేదికగా నేతలు పరస్పరం విమర్శలు గుప్పించుకున్నారు.”బండి సంజయ్ గారికి” అంటూ మొదట కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ వ్యవహారం దొంగలుపడ్డ ఆరు నెలలకి కుక్కలు మొరిగినట్టు ఉందని విమర్శించారు. మీరు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అన్న విషయం మర్చి పోయినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. అమృత్ మీ కేంద్ర పథకమేనని, అందులో అవినీతి జరిగిందని ముందుగా చెప్పింది స్వయానా మీ పార్టీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డేనని పేర్కొన్నారు. అయినప్పటికీ పాలు తాగుతున్న దొంగ పిల్లిలా కళ్లు మూసుకున్నారని ఆరోపించారు.ఈ వ్యవహారం మొత్తం ఆధారాలతో తాము బయటపెట్టాక ఈ చిల్లర మాటలు దేనికి? సీవీసీ స్వతంత్ర సంస్థ... దానికి మీ సిఫార్సు దేనికి? అని ప్రశ్నించారు. అయినా మీ అజబ్ ప్రేమ్‌కి గజబ్ కహానీ అందరూ గమనిస్తూనే ఉన్నారని వ్యాఖ్యానించారు.

బండి సంజయ్ కౌంటర్

కేటీఆర్ ట్వీట్ లేఖకు బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. “మేలుకో బాలుడా... ప్రజలు మీ ‘గోల్‌మాల్’ను కొనుగోలు చేయడం లేదు” అని చురక అంటించారు. మీ పెర్ఫార్మెన్స్‌కు కాంగ్రెస్ పార్టీ అదే పనిగా మీకు అభినందనలు తెలియజేస్తోంది అని తెలిపారు. కానీ ఇది మరో ‘డ్రామారావు’ వ్యవహారం అని ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. ప్రియమైన గజినీ... కాంగ్రెస్ చుట్టూ మీరు డ్యాన్స్ చేయడంలో బిజీగా ఉన్నారు, కానీ బీజేపీ అంతకు ముందు నుంచే అమృత్ టెండర్ల అవినీతిపై మాట్లాడుతోంది అని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తన స్వంత ‘కల్ హో నా హో’ దృష్టాంతంలో కూరుకుపోయిందన్నారు. ఎలాంటి అక్రమాలు జరగలేదని వారు నమ్మితే వెంటనే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ విచారణను కోరాలని డిమాండ్ చేశారు. విచారణ కూడా వేగవంతమయ్యేలా చూస్తామన్నారు. మీ ‘అజబ్ ప్రేమ్ కీ గజబ్ కహానీ’లో బీజేపీకి అతిథి పాత్ర అవసరం లేదని, తాము ప్రజల కోసమే ఉన్నామని బండి సంజయ్ పేర్కొన్నారు.

హైదరాబాదులో నకిలీ మహిళా ఫుడ్ ఇన్ స్పెక్టర్లు

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాజధాని హైదరాబాద్ (జీహెచ్‌ఎంసీ పరిధిలో) నకిలీ మహిళా ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు ప్రముఖ హోటళ్లకే టోకరా వేశారు. హోటళ్లలో తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తామంటూ యజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేశారు. అక్రమ సంపాదన కోసం వీరు ఫుడ్ ఇన్స్‌పెక్టర్ల అవతారం ఎత్తారు. గిస్మత్ మండీ హోటళ్లలో వారు తనిఖీలు చేశారు. అయితే వీరు మరొక హోటల్‌లో హ్యూమన్ రైట్స్ కమిషన్ నుండి వచ్చామని తనిఖీలు చేపట్టారు. దీంతో హోటళ్ల యజమానులకు అనుమానం వచ్చి జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇచ్చారు.తాము తనిఖీలు నిర్వహించలేదని చెప్పడంతో హోటళ్ల యజమానులు బిత్తరపోయారు. ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌ల పేరుతో తనిఖీలు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలు నకిలీలు అని తెలిపోయింది. షేక్ బహీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో వారిపై కేసు నమోదు అయింది. జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ అధికారులు హోటల్స్ వద్ద మాటు వేసి ఇద్దరు నకిలీ ఫుడ్ ఇన్స్‌పెక్టర్లను పట్టుకున్నారు. అనంతరం వీరిని పోలీసులకు అప్పగించారు. అయితే ఈ నకిలీ ఫుడ్ ఇన్స్‌పెక్టర్స్ బాధిత హోటళ్లలో ప్రముఖ సికింద్రాబాద్ అల్ఫా, స్వాగత్ గ్రాండ్, కెప్టెన్ కుక్, పరివార్, కృతంగా హోటళ్లు ఉన్నట్లు తెలుస్తోంది.

రాజ్యసభ సభ్యత్వానికి ఆర్ కృష్ణయ్య రాజీనామా

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ బీసీ నేత ఆర్.కృష్ణయ్య తన రాజ్యసభ సభ్యత్వానికి నిన్న రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాజ్యసభ చైర్మన్ నేడు ఆమోదించారు. 2022 జూన్?లో ఆర్.కృష్ణయ్యను వైసీపీ రాజ్యసభకు పంపించింది. తెలంగాణకు చెందిన బీసీ నేతను రాజ్యసభకు పంపించడంపై అప్పుడు చర్చ జరిగింది. అయితే ఆయన అనూహ్యంగా నిన్న రాజీనామా చేశారు. వైసీపీకి 11 మంది రాజ్యసభ సభ్యులు ఉండగా, మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు ఇదివరకే రాజీనామా చేశారు. తాజాగా ఆర్.కృష్ణయ్య రాజీనామా లేఖను రాజ్యసభ చైర్మన్ ఆమోదించారు. దీంతో వైసీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య 8కి పడిపోయింది. ఆర్.కృష్ణయ్య స్థానం ఖాళీ అయిందంటూ రాజ్యసభ చైర్మన్ బులెటిన్ విడుదల చేశారు.

కేటీఆర్ బలుపు మాటలు తగ్గించుకో..సుద్దపూస ముచ్చట్లు ఆపు

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : కేటీఆర్ బలుపు మాటలు తగ్గించుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హితవు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఫిరాయింపులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన కేటీఆర్ ఈరోజు నీతులు చెబుతారా? అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... అరవై మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను, ఎంపీలను చేర్చుకున్న నువ్వు కూడా ఫిరాయింపుల గురించి మాట్లాడుతావా? అని నిలదీశారు.నాడు ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యేలకు గులాబీ కండువా కప్పి చేర్చుకున్నది ఎవరని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ప్రలోభపెట్టి, బెదిరించి బీఆర్ఎస్‌లో చేర్చుకున్న సన్నాసి ఎవరు? అని ధ్వజమెత్తారు. రోజుకో ఎమ్మెల్యేను చేర్చుకొని చివరకు విలీనం అంటూ అబద్ధాలు చెప్పిన దగాకోరులు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు పార్టీలను మింగేసి ఇప్పుడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యమంటూ నంగనాచి కబుర్లు చెబుతావా? అని ధ్వజమెత్తారు.పదేళ్ల పాటు కేటీఆర్, కేసీఆర్ ప్రదర్శించిన అతి తెలివిని తెలంగాణ ప్రజలు చూశారన్నారు. రాష్ట్రంలోని సిగ్గు, మర్యాద లేని కుటుంబం ఏదైనా ఉందా అంటే అది కల్వకుంట్ల కుటుంబమే అన్నారు. నాడు ఫిరాయింపులకు పాల్పడి ఇప్పుడు సుద్దపూసలు మాటలు చెబుతున్నారని చురక అంటించారు. అయినా ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉందని, దాని గురించి కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.ప్రజలు ఛీత్కరించినా మీడియాలో నానడం కోసం ఏదో ఒకటి మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు నూకలు చెల్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డిని ఆడిపోసుకోవడమే బీఆర్ఎస్ దొంగల ముఠాకు పనిగా మారిందని విమర్శించారు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ చేస్తే సంసారం... ఇతరులు చేస్తే వ్యభిచారమా? అని ప్రశ్నించారు. వరుస ఎన్నికల్లో ఓడిపోయినా బుద్ధి రావడం లేదన్నారు.

తెలంగాణలో రేవంత్ కుటుంబం దోపిడీ

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబం దోచుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి అయ్యప్ప సొసైటీలో ట్యాక్స్ వసూలు చేస్తున్నారని, కమీషన్లు, సెటిల్‌మెంట్ల దందా నడిపిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గతంలో తనతో చెప్పారని తెలిపారు. సీఎం, ఆయన బంధువులు చేస్తున్న దౌర్జన్యాలతో తెలంగాణలో రియల్ ఎస్టేట్ ఢమాల్ అయిందన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్న కారణంతో వారిపై రేవంత్‌రెడ్డి సర్కారు పగబట్టినట్లుగా వ్యవహరిస్తోందన్నారు. హైడ్రా పేరుతో పేదల బతుకులను రోడ్డుపాలు చేస్తున్నారని మండిపడ్డారు. “హైడ్రాకు అందరూ సమానమని చెబుతూనే.. సీఎం రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డికి మాత్రం ముందుగా నోటీసులిచ్చారు. పేదల ఇళ్లను మాత్రం పిల్లలు పుస్తకాలు తెచ్చుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా కూలుస్తున్నారు” అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కాంగ్రెస్ నేతలు పట్నం మహేందర్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్లను కూలగొట్టాలని సవాల్ విసిరారు. పేదల ఇళ్లను కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని, బాధితులకు అండగా పోరాటం చేస్తామని ప్రకటించారు. “తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ కనిపిస్తూనే ఉంటారు. ఆయన ఆనవాళ్లు చెరిపేయడం మీ వల్లకాదు చిట్టినాయుడూ” అని వ్యాఖ్యానించారు.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల బతుకు బస్టాండ్ అయిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. “మనం మనోడు కాదంటున్నాం. కాంగ్రెస్ వాళ్లూ మావాడు కాదంటున్నారు. దీంతో వాళ్లు ఎటూ కాకుండా పోయారు. వారి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయి. ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు” అని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకున్నారన్న మంత్రి శ్రీధర్‌బాబు.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు కండువా కప్పిన సన్నాసి, దౌర్భాగ్యుడు ఎవరో చెప్పాలన్నారు. వృద్ధులకు పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీని ఏపీలో సీఎం చంద్రబాబు అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే అమలు చేశారని కేటీఆర్ తెలిపారు. ఇక్కడ రేవంత్‌కు మాత్రం చేతనైతలేదని విమర్శించారు. ఇక వైద్య విద్య ప్రవేశాలకు నిర్ణీత గడువు ముగుస్తోందని, ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడెదెప్పుడంటూ కేటీఆర్ ‘ఎక్స్’ వేదికగా ప్రశ్నించారు. కాగా, బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయమంత్రిననే విషయాన్ని మరిచిపోయారంటూ కేటీఆర్ విమర్శించారు. అమృత్‌లో అవినీతి జరిగిందని ముందుగా చెప్పింది బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అని, కానీ.. ఆయన ఇప్పుడు దొంగపిల్లిలా కళ్లు మూసుకున్నారని వ్యాఖ్యానించారు. తాము మొత్తం ఆధారాలతో బయటపెట్టాక చిల్లర మాటలెందుకని, సీవీసీకి సిఫారసు చేయడమెందుకని ప్రశ్నించారు.

నేడు రాష్ట్రంలో భారీ వర్షాలు

హైదరాబాద్,డెస్క్ ,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడా గంటకు 40-50 కి.మీ. వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈనెల 26, 27 తేదీల్లో కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 27 వరకు అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరం వద్ద పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో సోమవారం అల్పపీడనం ఏర్పడినట్లు వెల్లడించింది. కాగా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళవారం వర్షాలు దంచికొట్టాయి. వరంగల్ జిల్లా ఖిల్లా వరంగల్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా 9.7 సెం.మీ. వర్షపాతం నమోదైంది. అలాగే, రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లో 8.95, ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో 8.53, నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలో 8.35, నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరులో 7.8, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తాటివనంలో 7.78, మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేటలో 7.2 నిర్మల్ జిల్లా భైంసాలో 7.4 సెం.మీ. వర్షపాతం రికార్డయింది.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మంగళవారం భారీ వర్షాలు కురిశాయి. వరద నీరు ముంచెత్తడంతో మేడ్చల్ జిల్లా మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారిపై, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో మంఖాల్, హర్షగూడ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

గుమ్మడిదల మండల ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు

గుమ్మడిదల,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకుల ఆదేశాల మేరకు గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ ప్యారానగర్ పరిసరాల ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దంటూ గత ప్రభుత్వంలో పని చేసిన పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీలు మారి ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహా కు వినతి పత్రం ఇవ్వడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పనిచేసిన వ్యక్తులతో కలిసి పలువురు బిఆర్ఎస్ నాయకులు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి లోకారి ఒప్పందం చేసుకున్నప్పటికీ ప్రజాక్షేత్రంలో ప్రజలు పాతరేసే సమయం ఆసన్నమవుతుందని ఉనికిని కోల్పోకుండా ఉండడానికే డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు చేయొద్దంటూ జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు లకు వినతి పత్రాలు ఇవ్వడం హాస్యస్పదమని విమర్శించారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలోనే మండలంలోని ప్యారా నగర్ అటవీ ప్రాంతం లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేయకపోయినప్పటికీ గత పాలకులు తప్పుడు నివేదికలు సృష్టించుకున్న పత్రాలపై మండల మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు సంతకాలు చేసి తెలియనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు మండల ప్రాంతమంతా పచ్చటి అటవీ ప్రాంతం తో పాటు వ్యవసాయదారిత ప్రాంతం కావడంతో అటవీ ప్రాంతం కలుషితంతో పాటు దిగువనున్న చెరువులు కుంటలు వ్యవసాయ పంట పొలాలు పూర్తిగా కలుషితమవుతుందని తెలుసుకోకపోయారని విమర్శించారు అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి వన్యప్రాణుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందని తెలుసుకోకుండా అటవీ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం సోషనీయమని హెచ్చరించారు టీపిసిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డంప్యాడ్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా కు ఏట్టి పరిస్థితుల్లో మా ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పార్టును వ్యతిరేకిస్తున్న విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరం వెళ్లి సూచించామని తెలిపారు ప్రస్తుత పరిస్థితుల్లో అన్నారం ఎయిర్ ఫోర్స్ అకాడమీ పరిసరాల ప్రాంతంలో డంప్యాడ్ ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బుర్రు చల్లే ప్రక్రియ చేపట్టే వారికి త్వరలో రానున్న స్థానిక సంస్థల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీలు గోవర్ధన్ గౌడ్, యువ నాయకులు మద్ది ప్రతాపరెడ్డి, ఎం నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మండలి తులసీదాస్, విజయ్ కుమార్, నల్లవల్లి రవి, బ్యాగరి బిక్షపతి, ఇప్ప రాంరెడ్డి, కిష్టాగౌడ్, రాజు గౌడ్, బేకు నర్సింగ్, శ్రీనివాస్ గౌడ్, పల్నాటి వినోద్, రవీందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, దేవుని నర్సింలు, మేకల యాదగిరి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు

గుమ్మడిదల,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండల పరిధిలోని వీరన్నగూడెం వీరభద్ర స్వామి దేవాలయం రెండు నెలల హుండీ లెక్కింపు జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి శివరాజ్, కార్యనిర్వాహణ అధికారి ఉప్పల శశిధర్, గ్రామ పెద్దల పర్యవేక్షణలో కామారెడ్డి రాజరాజేశ్వరి సేవా సమితి వారిచే హుండీ లెక్కింపు నిర్వహించారు హుండీలో వివిధ దేశాల కరెన్సీ నోట్లు కూడా హుండీలో వచ్చినట్లు తెలిపారు ఉండి పూర్తి ఆదాయం 18,23,572 /-అన్నదాన హుండీ ఆదాయం 51,604 /- కార్యక్రమంలో మద్ది ప్రతాపరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సోమయ్య, భాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి అర్చకులు భక్తులు దేవస్థానం సిబ్బంది రవీంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా

- ప్రత్యేక అధికారి జగదీష్

మండల ప్రజా పరిషత్ కార్యాలయము-రాయికోడ్.

రాయికోడ్,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : రాయికోడ్ మండలం పాంపాడ్ ప్రాజెక్టు మిషన్ భగీరథ కార్మికులు గత సంవత్సరం నుండి వేతనాల కోసం పలుమార్లు మిషన్ భగీరథ అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ ఏళ్ళతరబడి తిరిగిన సమస్య పరిష్కరించని అధికారులు బకాయి వేతనాలు 3 నెలల 18 రోజుల జీతభత్యాలు రావాల్సి ఉన్నా ఇవ్వని కాంట్రాక్టు పట్టించుకోని అధికారులు ఎన్ని రకాలుగా అధికారులకు విన్నవించుకున్నా చేవిన పడలేనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు కార్మికులు అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయి చివరకు నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని చేపడతామని ముందుగా మండల ప్రత్యేక అధికారికి మోమోరండాన్ని సమర్పించారు. వారం రోజులు ముగిసే లోగా పాత బకాయి వేతనాలు ఇవ్వని ఎడల బంద్ కార్యక్రమాన్ని చేపడతామని మిషన్ భగీరథ కార్మికులు మండల అధికారులకు తెలియపరిచారు.

ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ కీర్తిశేషులు కొప్పు నర్సింలు 8 వ వర్ధంతి

హత్నూర,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : గత మూడు దశాబ్దాలుగా పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకొని అనారోగ్యంతో గత ఎనిమిది సంవత్సరాల క్రితం మృతి చెందిన సీనియర్ పాత్రికేయుడు కీర్తిశేషులు కొప్పు నర్సింలు, 8 వ వర్ధంతిని పురస్కరించుకుని హత్నూర మండల పాత్రికేయులు నాయకులు మంగళవారం సాయంత్రం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ కీర్తిశేషులు కోప్పు మర్సింలు, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చు కోవడంలో తన కృషి ఎంతో ఉన్నదని ఆయన కొనియాడారు. గత మూడు శతాబ్దాల పాటు పత్రికా రంగంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైన మొక్కవోని ధైర్యంతో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య తన కలం ద్వారా అనేక సమస్యలు పరిష్కారానికి కృషి చేశాడని ఆయన అన్నారు. ఈ తరం పాత్రికేయులు కీర్తిశేషులు కొప్పు నర్సింలు, అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రిక విలేకరులు ఆంజనేయులు గౌడ్, వంజరి ఆంజనేయులు, శ్రీహరి, వెంకటేశం గౌడ్, తూర్పాటి రమేష్, శంకర్,యాదయ్య, దస్తగిరి, నాయకులు దుర్గా రెడ్డి, సతీష్, మధు , తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యాడ్ ఏర్పాటు చేయకూడదని ఎంపి రఘునందన్ రావు కి వినతిపత్రం

గుమ్మడిదల,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారానగర్ లో ఏర్పాటు చేయనున్న గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి డంపింగ్ యార్డును తక్షణమే నిలపివేయాలని కోరుతూ మంగళవారం గుమ్మడిదల బిజెపి బీఆర్ఎస్ నాయకులు ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఎంపీ తో మాట్లాడుతూ అటవీ ప్రాంతం పచ్చటి వాతావరణంతో కూడిన గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో పూర్తిగా కలుషితమైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నష్టపోవడమే కాక మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించారు బిజెపి మండల అధ్యక్షుడు పలుగు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులను మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయకుండా తక్షణమే పనులను నిలిపివేయాలని ఎంపీ రఘునందన్ రావు ను కోరారు వెంటనే స్పందించిన ఎంపీ రఘునందన్ రావు సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి వివరాలను తెలుసుకొని డంప్యాడ్ ఏర్పాటు నిలిపివేయాలని శాఖ అధికారులకు సూచించినట్లు తెలిపారు కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దోమడుగు శంకర్, శ్రీనివాస్, నాయకులు దేవేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్, రవీందర్ రెడ్డి, రాఘవరెడ్డి, అంజిరెడ్డి, ఆకుల సత్యనారాయణ, మాధవ రెడ్డి, చెన్నంశెట్టి సూర్యనారాయణ, రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

వికలాంగులతో సహా నిరుపేదలకు అండగా నిలుస్తున్న దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్

సిద్ధిపేట,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : సిద్దిపేట జిల్లా ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన దాములవారి రాములు తన భార్య లక్ష్మి వారికి ఏడుగురు సంతానం అందులో ఇద్దరు దివ్యాంగులు ఉన్నారు.వీరు గతంలో గాడిద పాలు అమ్ముకొని జీవనం సాగిస్తుండేవారు.ప్రస్తుతం గాడిదలు లేక పొట్టకూటికి సీసాలు, ప్లాస్టిక్ వంటివి రోడ్లపై ఏరుతూ వాటిని అమ్ముకొని,ఒక పూట తింటే మరొక పూట పస్తులు ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వీరికి సర్పంచ్ కానీ ఇతరులు కానీ ఎవరి సహాయం లేక ఆ కుటుంబంలో ఉన్న దివ్యంగులకు సదరం సర్టిఫికెట్ లేక పెన్షన్ రాక ఇబ్బందులకు గురవుతున్నారని సదరం సర్టిఫికెట్ కొరకు సిద్దిపేట జిల్లా దివ్యాంగుల స్వేచ్ఛ సంఘాన్ని ఆశ్రయించారు. సంఘం అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ వారి సహాయార్థానికి ఒకరికి ఎం ఆర్ దివ్యాంగులు చెందినవారు ఉండగా, వారిని బోయిన్పల్లికి తీసుకువెళ్లి అక్కడి డాక్టర్ల ద్వారా ఎంఆర్ సర్టిఫికెట్ తీసుకువచ్చాడు. మరొకరు ఆర్తో కి చెందినవారు కాగా వీరిద్దరినీ కలెక్టర్ కార్యాలయానికి తీసుకువెళ్లి సదరం అధికారుల సహాయంతో స్లాట్ బుక్ చేపించి, సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ దవాఖానాలో వారిద్దరికీ సదరం సర్టిఫికెట్లను దగ్గరుండి ఇప్పించాడు.కెమ్మసారం అశోక్ మాట్లాడుతూ... దివ్యాంగులతో సహా ఎవరైనా నిరుపేద స్థితిలో ఉండి కష్టాల్లో ఉంటే వారికి దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం సదా మీ సేవలో అందుబాటులో ఉంటుందని అన్నాడు.

నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులే

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. జి. సాయిలు

-ఆకట్టుకున్న తెలంగాణ రైతాంగ పోరాట వీధి నాటకం

ఆందోల్,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేసింది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. సాయిలు గుర్తుచేశారు. మంగళవారం జోగిపేటలోని క్లాక్ టవర్ వద్ద ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట వీధి నాటక శౌర్య యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసు, మహారాష్ట్ర, విజయవాడ, హైదరాబాదు ప్రాంతాలతో పాటు 11 జిల్లాల్లో నిజాం పాలనలో ఎన్నో అరాచకాలకు, ఆకృత్యాలకు పాల్పడితే, ఇందుకు వ్యతిరేకంగా, తెలంగాణ ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టులు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం 1930 సంవత్సరంలో ఉద్యమాల గడ్డ జోగిపేటలో ప్రథమాంధ్ర మహాసభ పురుడుపోసుకోగా, 1951 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిందన్నారు. రైతులు పండించిన పంటలను దోచుకునేందుకు ఖాసీం రాజ్వీ, దొర రామచంద్ర రెడ్డిలు ప్రయత్నాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ అడ్డుకోగా, అమెకు అండగా దొడ్డి కొమరయ్య నిలిచారన్నారు. రామచంద్ర రెడ్డి నిజాం సైనికులతో కలిసి దొడ్డి కొమరయ్యను కాల్చి చంపినా, కమ్యూనిస్టులు మాత్రం ఉద్యమాన్ని ఆపలేరని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాట తీరును ప్రజానాట్యమండలి కళ్లకు కట్టినట్టు చూపించిన కళాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. విద్యాసాగర్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఏ. నాగభూషణం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్, నాయకులు సురేష్, రాములు, పెంటయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు ఎర్వుల వెంకన్న, చంద్ర మౌళి, గంతేపాక శివ, గంటెపాక శ్రీ కృష్ణ, నరేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల నమోదుకు ఏర్పాట్లు

- ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల నమోదుకు ఏర్పాట్లు

- ఈ నెల 30 నుండి నవంబర్ 06 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు

- డిసెంబర్ 30 న ఓటరు తుది జాబితా

సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఈ నెల (సెప్టెంబర్) 30 నుండి దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. పై నాలుగు జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ స్థానంతో పాటు, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ సభ్యుల కాలపరిమితి 2025 మార్చి 29 నాటితో ముగియనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్షన్ కమిషన్ అర్హత కలిగిన ఓటర్లకు పేర్ల నమోదు కోసం అవకాశం కల్పిస్తూ ఈ నెల 30న పబ్లిక్ నోటీసును జారీ చేయనుందని తెలిపారు. అక్టోబర్ 16, 25 వ తేదీలలో రెండు పర్యాయాలు పత్రికాముఖంగా కూడా ప్రకటనలు జారీ చేస్తారని అన్నారు. 2024 నవంబర్ 06 వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏఈఆర్ఓ కార్యాలయాల్లో నేరుగా కూడా ఓటర్లు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువులోపు దాఖలైన దరఖాస్తులను పరిశీలించిన మీదట నవంబర్ 23 న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వ తేదీ వరకు తెలియజేయవచ్చని అన్నారు. 2024 డిసెంబర్ 30 న నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు జాబితాలో పేర్ల నమోదు కోసం ఈ నెల 30 నుండి 2024 నవంబర్ 06 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్లు ఫారం-18 లో, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఫారం-19 లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

హైడ్రా రాష్ట్ర ప్రజలు క్షేమంగా సంతోషంగా ఉండాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

గజ్వేల్ రూరల్,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : హైడ్రా ప్రయోగంతో జంట నగరాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తుండగా,మంచిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ శునకానందం పొందుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి జంటనగరాలు జలమయం అవుతుండగా,ఆ పాపం రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ కే తగులుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ అక్రమ కబ్జాలకు నోటీసులు ఇచ్చి దండుకోగా, ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కబ్జాలు,అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పై దుమ్మెత్తి త్తిపోస్తున్నట్లు విమర్శించారు. అయితే వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆత్మ రక్షణలో పడి ప్రజలను రెచ్చగొడుతూ తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలిపారు.అలాగే వైద్యం,సాగునీరు తదితర అంశాలపై మాజీ మంత్రి హరీష్ రావు,కేటిఆర్ ఆరోపణలు సిగ్గుచేటని,తామేదో రాష్ట్రాన్ని ఉద్ధరించినట్లు బిల్డప్ ఇవ్వడం తగదని నిలదీశారు.రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను దిక్కులేని వారు చేయగా ప్రజలు వారి అవినీతి అక్రమాలను గ్రహించి బుద్ధి చెప్పినప్పటికీ సిగ్గు రాలేదని అన్నారు.ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలతో జరిగిన నష్టాలను సైతం కాంగ్రెస్ ఖాతాలో వేస్తున్నట్లు ఎద్దేవా చేశారు.ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ భూములు,సహజ వనరుల సంరక్షణకు హైడ్రాను గ్రామాలకు విస్తరించాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీకి అధికారకాంక్ష తప్ప మరోటి లేదని,అయితే వారి హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై దర్యాప్తు వేగవంతం చేసినందునే అసత్య ఆరోపణలు చేస్తూ కార్యకర్తలను రెచ్చగొట్టి చెప్పు చేతుల్లో ప్రజలు మాత్రం వారి మాటలను విశ్వసించడం లేదని వివరించారు.

రేషన్ డీలర్ల ప్రతి హామీని నెరవేరుస్తాం

పటాన్చెరు,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని పటాన్చెరు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగిన రేషన్ డీలర్ల సంఘానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాదిమంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాగనీయమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీల అమలుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా.. ఐదు వేల రూపాయల గౌరవ వేతనం, క్వింటాలకు 300 రూపాయల కమిషన్ అందించాలను కోరుతూ త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీలర్ల సంఘం అధ్యక్షులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని తెలిపారు. హామీల అమలు అనంతరం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రెండు లక్షల మందితో విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేస్తానని తెలిపారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు మాట్లాడుతూ.. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, ప్రతి రేషన్ డీలర్ కు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్, ఎంఎల్ఎస్ పాయింటలో ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలు, కరణం సమయంలో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు తిరిగి రేషన్ దుకాణాలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు కృష్ణమూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వంభర్, వివిధ జిల్లాల నుండి సుమారు పదివేల మంది రేషన్ డీలర్లు హాజరయ్యారు.

సంక్షేమ గురుకుల పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు అవసరమైన వస్తువులపై ప్రతిపాదన సిద్ధం చేయాలి

- గురుకులాల ,పాఠశాలలలో సైన్స్ ల్యాబ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

- వివిధ శాఖల సంక్షేమ అధికారులు జిల్లా విద్యాధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష

సంగారెడ్డి బ్యూరో,సెప్టెంబర్ 25 (మెతుకు సీమ న్యూస్) : రానున్న ఉన్నది చలికాలం అని చలికాలంలో సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వారికి అవసరమైన బ్లాంకెట్లు , దుప్పట్లు కొనుగోలుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లాలోని వివిధ శాఖల సంక్షేమ అధికారులను జిల్లా కలెక్టర్ క్రంతీ వల్లూరు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయము లో వివిధ శాఖల సంక్షేమ అధికారులు సంక్షేమ వసతి గృహాల ఆర్సీవోలు ,విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో కావలసిన వసతులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు , గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు చలికాలంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు . విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు, బ్లాంకెట్లు కొనుగోలు కు వివిధ శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సంక్షేమ గురుకుల పాఠశాలలో అన్ని సౌకర్యాలతో సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే ల్యాబ్ ఉన్నచోట అవసరమైన వస్తువుల కొనుగోలుకు ప్రతిపాదన తయారు చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పనకు ఏమేమి, అవసరమో వాటన్నిటిని కొనుగోలుకు ఎంత వ్యయం అవుతుందో పాఠశాలల వారీగా ప్రతి పనులు పంపాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని విద్యార్థులకు సకాలంలో కాస్మెటిక్ చార్జీలు చెల్లించాలని అధికారులకు సూచించారు .